సైదాపూర్: గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పిస్తున్న నాయకులు

వీణవంక: కొండపాకలో..

రామడుగు: గోపాల్‌రావుపేటలో..

మహాత్మా.. కాంగ్రెస్‌కు బుద్ధి ప్రసాదించు

- ఆ పార్టీవి మోసపూరిత హామీలు
- 420వాగ్ధానాల అమలులో పూర్తిగా విఫలం
- బీఆర్ఎస్ శ్రేణుల మండిపాటు
- జిల్లా వ్యాప్తంగా మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి

'ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 420హామీలు అమలు చేసేవిధంగా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి ప్రసాదించు మహాత్మా..' అంటూ గురువారం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించారు. మోసపూరిత వాగ్ధానాలు చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. అనంతరం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మానకొండూర్: ముంజంపల్లిలో గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పిస్తున్న జీవీఆర్, బీఆర్ఎస్ నాయకులు

హుజూరాబాద్ టౌన్, జనవరి 30: పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో గల మహాత్ముడి విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధికాశ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు అపరాజ ముత్యంరాజు, ప్రతాప్ తిరుమల్ రెడ్డి, తాళ్లపెల్లి శ్రీనివాస్, ముక్క రమేశ్, రమాదేవి, సుశీల, కుమార్, ఉమామహేశ్వర్, ప్రతాప మంజుల కృష్ణ, నాయకులు చింత శ్రీనివాస్, ఇమ్రాన్, పంజాల శ్రీధర్, మోరె మధు, రమేశ్, లింగం, దిల్ శ్రీను, ఎర్ర శ్రీధర్ పాల్గొన్నారు.

సైదాపూర్, జనవరి 30: సైదాపూర్ మండలం కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, సింగిల్ విండో చైర్మన్ బిల్లా వెంకట్‌రెడ్డి, నాయకులు, అబ్బిడి రవీందర్, ఓదెలు, మోహన్, రవీందర్, కొమురయ్య, స్వామి, శ్రీనివాస్, రమేశ్, సురేశ్, తదితరులున్నారు.

వీణవంక, జనవరి 30: కొండపాక గ్రామంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ అసమర్థ పాలనపై గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అప్పని హరీశ్‌వర్మ, మాజీ సర్పంచ్ ఆవాల అరుంధతి–గిరిబాబు, గ్రామాధ్యక్షుడు భూమయ్య, నాయకులు కాసర్ల సుధాకర్, మ్యాడగోని శ్రీనివాస్, గట్టు మధు, మొగిలి, రాజు, వొల్లాల శ్రీకాంత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్ రూరల్, జనవరి 30: ముంజంపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నందగిరి మల్లయ్యాచారి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని గాంధీజీని వేడుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి, కాసం బ్రహ్మారెడ్డి, ఎల్లుగొండ లింగయ్య, బాలెంకి మల్లేశం, డాక్టర్ శ్రీనివాస్, బండ విజేందర్ రెడ్డి, బత్తిని సాగర్ గౌడ్, రెడ్డి సంపత్ రెడ్డి, గుర్రం కిరణ్ గౌడ్, రాచకట్ల వెంకట స్వామి, ఇస్కుల్ల ఆంజనేయులు, కొత్త వెంకట రెడ్డి, జలపతి రెడ్డి, పిండి సందీప్, లక్ష్మణ్, కొత్త వెంకట రెడ్డి, మల్లయ్య, రుద్రారం శ్రీనివాస్, బొడ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్, జనవరి 30: బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మహాత్మానగర్‌లోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి, నిరసన వ్యక్తం చేశారు. మండలాధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉల్లెంగుల పద్మ, నాయకులు పాశం అశోక్‌రెడ్డి, మడుపు శ్రీనివాస్‌రెడ్డి, పొన్నాల సంపత్, మాతంగి లక్ష్మణ్, బొర్ర రవీందర్, అడిచెర్ల సత్యం, కొండ్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం, జనవరి 30: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపారు.

చిగురుమామిడి, జనవరి 30: మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, మాజీ సర్పంచ్ల సన్నీల వెంకటేశం, బెజ్జంకి లక్ష్మణ్, కానుగంటి భూమిరెడ్డి, బోయిని శ్రీనివాస్, ముప్పిడి నరసింహారెడ్డి, నాయకులు ఆకవరం శివప్రసాద్, కొత్త కైలాసం, పెసరి రాజేశం, దుడ్డేల లక్ష్మీనారాయణ, ఎండీ సర్వర్ పాషా, నాగిల్ల రాజిరెడ్డి, బుర్ర తిరుపతి, శ్యామకూర సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

శంకరపట్నం: మండల కేంద్రంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి వినతి పత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామడుగు, జనవరి30: గోపాల్‌రావుపేట బస్టాండ్ కూడలిలోని గాంధీ విగ్రహానికి స్థానిక ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ పూడూరి మణెమ్మ వినతిపత్రం సమర్పించగా, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పూడూరి మల్లేశం, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రేణికుంట అశోక్, బీఆర్ఎస్ నాయకులు మల్లేశం, బుధారపు కార్తీక్, దాసరి శంకర్, సీపెల్లి మధు, బాపురాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి, జనవరి 30: పట్టణంలోని గాంధీజీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, ఆర్నకొండ సింగిల్ విండో చైర్మన్ మినీపాల తిరుపతి రావు, పార్టీ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ చిలక రవి, మాజీ జడ్పీటీసీలు ఇప్పనపల్లి సాంబయ్య, మాచర్ల వినయ్, మార్కెట్ మాజీ చైర్మన్‌లు గడ్డం చుక్కరెడ్డి, చంద్ర శేఖర్ గౌడ్, నాయకులు బండారపు అజయ్ కుమార్ గౌడ్, సిపెళ్లి గంగయ్య, గన్ను శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, మారం యువరాజ్, కొత్తూరు మహేశ్, కృష్ణ, సిరవేణి శ్రీకాంత్, నరేశ్ రావణ్, పెద్దెల్లి అనిల్, వడ్లూరి భూమయ్య, మాఊరం మహేశ్, రమేశ్, గాండ్ల లక్ష్మణ్, బిసవేణి రాజశేఖర్ పాల్గొన్నారు.

చిగురుమామిడిలో..

ప్రాసిక్యూటర్ల క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా జడ్జి ప్రతిమ

కోర్టుచౌరస్తా, జనవరి 30: కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రాసిక్యూటర్స్ యూనిట్ 2025 క్యాలెండర్‌ను గురువారం జిల్లా జడ్జి బి ప్రతిమ ఆవిష్కరించారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో ముద్రించిన ఈ క్యాలెండర్‌లో ఉమ్మడి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వివరాలతో పాటు 2025 సంవత్సరానికి సంబంధించి పని దినాలు, సెలవుల వివరాలను దీనిలో పొందుపరిచారు. కార్యక్రమంలో కరీంనగర్ మొదటి అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్, కరీంనగర్ యూనిట్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి శరత్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జూలూరు శ్రీరాములు, ఆరెల్లి రాములు, గౌరు రాజిరెడ్డి, గడ్డం లక్ష్మణ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వీరస్వామి, రంజిత్ పాల్గొన్నారు.

గ్రామ సభను బహిష్కరించిన రైతులు

నవాబ్ పేటలో వినతిపత్రం అందజేస్తున్న రైతులు

చిగురుమామిడి, జనవరి 30: గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల కోసం గురువారం భూసేకరణ అధికారి కిరణ్ ప్రకాష్ గ్రామసభ నిర్వహించగా, రైతులు గ్రామసభను బహిష్కరించారు. మండలంలోని నవాపేట గ్రామంలో రైతు వేదికలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న తమకు ప్రభుత్వం ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం పరిహారం ఇవ్వాలని రైతులు అధికారులు డిమాండ్ చేశారు. గ్రామ సభలో భూములు కోల్పోతున్న రైతుల పేర్లను వివరాలు చదువుతుండగా రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎకరానికి 44– నుంచి 55 లక్షల డిమాండ్ ఉందన్నారు. తక్కువ పరిహారం ఇస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, కుటుంబాలు విధిన పడుతాయని అధికారుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల డిమాండ్‌ను ప్రభుత్వం పరిష్కరిస్తేనే ప్రాజెక్టు పనులను కొనసాగిస్తామని, లేనిచో అడ్డుకుంటామని రైతులు స్పష్టం చేశారు. అనంతనం వినతి పత్రం అందజేశారు. దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ కిరణ్ ప్రకాశ్ రైతులకు తెలిపారు. ఈ గ్రామ సభలో మండల వ్యవసాయ అధికారి రాజులనాయుడు, సీనియర్ అసిస్టెంట్ రజని తదితరులున్నారు.

వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరా: జిల్లా నోడల్ అధికారి అన్నపూర్ణ

ముకరంపుర, జనవరి 30: వేసవిలో నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరాకు క్షేత్ర స్థాయిలో అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ జిల్లా నోడల్ అధికారి అన్నపూర్ణ పేర్కొన్నారు. కరీంనగర్ సర్కిల్ సమావేశం మందిరంలో వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరాపై గురువారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్పీడీసీ ఎల్, ట్రాన్స్‌కో ఎస్ఈలు మేక రమేశ్ బాబు, శ్రీనివాస్ సర్కిల్ పరిధిలో ఉన్న ప్రస్తుత పరిస్థితి, వేసవిలో ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టబోయే పనుల గురించి నోడల్ అధికారికి తెలియజేశారు. సమావేశంలో డీఈలు ఉపేందర్, జే రాజం, ఎం తిరుపతి, కాళిదాసు, చంద్రమౌళి, లక్ష్మీరెడ్డి, ఏడీఈలు శ్రీనివాస్, నరేందర్, లావణ్య, కిరణ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభం

ముకరంపుర, జనవరి 30: కరీంనగరంలోని టౌన్–7సెక్షన్‌లో ఏర్పాటు చేసిన కొత్త ట్రాన్స్ ఫార్మర్‌ను సర్కిల్ నోడల్ అధికారి అన్నపూర్ణ ప్రారంభించారు. ఎస్ఈ మేక రమేశ్‌బాబు, డీఈలు (టెక్నికల్) ఉపేందర్, రాజం, టౌన్–2 ఏడీఈ లావణ్య, ఏఈ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

'అనలైటికల్ టెక్నిక్స్ ఇన్ ప్లాంట్ సైన్సెస్' పుస్తకావిష్కరణ

కమాన్‌చౌరస్తా, జనవరి 30 : శాతవాహన విశ్వవిద్యాలయ వృక్షశాస్త్ర విభాగాధిపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయిని కిరణ్ రచించిన తెలుగు అకాడమీ ప్రచురించిన 'అనలైటికల్ టెక్నిక్స్ ఇన్ ప్లాంట్ సైన్సెస్' పుస్తకాన్ని శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ఉమేశ్ కుమార్ పుస్తకాన్ని రచించిన డాక్టర్ సాయిని కిరణ్ అభినందిస్తూ, మరిన్ని పుస్తకాలు రాయాలని, పరిశోధనలు చేయాలని విశ్వవిద్యాలయ అభివృద్ధికి భాగస్వాములు కావాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయంతి, రసాయన శాస్త్ర విభాగపు అధిపతి డాక్టర్ నమ్రత, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ సరసిజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవ అనిర్వచనీయం

పారిశుధ్య కార్మికులతో చల్ల స్వరూపారాణి, హరిశంకర్

కార్పొరేషన్, జనవరి 30: నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవ అనిర్వచనీయమని నగర మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి–హరిశంకర్ అన్నారు. గురువారం నగరంలోని 37వ డివిజన్ మీకోసం కార్యాలయంలో డివిజన్లో పనిచేసే మున్సిపల్ పారిశుధ్య కార్మికులను శాలువా కప్పి సన్మానించారు. బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దంపతులతో పాటు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, జవాన్ సాయి సంజీవ్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ తేదీ మార్చాలి

కలెక్టరేట్, జనవరి 30 : కరీంనగర్ శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల తేదీ మార్చాలని తెలంగాణ యువజన సంఘాల ప్రతినిధి, బీఆర్ఎస్ నాయకుడు సత్తినేని శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శాసనమండలి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారిగా వ్యవహరిస్తున్న డీఆర్‌వోకు గురువారం ఆయన చాంబర్‌లో వినతిపత్రం అందజేశారు. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి వేడుకల నేపథ్యంలో 27న ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొనే ఉద్యోగులు, ఓటర్లను దృష్టిలో పెట్టుకుని పోలింగ్ తేదీ మార్చేలా ఎన్నికల సంఘానికి సిఫారసు చేయాలని కోరారు. కాగా, కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఈఆర్‌వో వెంకటేశ్వర్లు తెలిపారు.

నూతన మోడల్ వాహనం ఆవిష్కరణ

హుజూరాబాద్ టౌన్, జనవరి 30: పట్టణంలోని రాహుల్ మోటార్స్ హీరో షోరూంలో ఆ కంపెనీ నూతనంగా విడుదల చేసిన డెస్టినీ 125 స్కూటీని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బండ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్కూటీలోని ఫీచర్స్ గురించి షోరూం ఎగ్జిక్యూటివ్‌లను గందె రాధిక అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, చక్రధర్, శ్రీనివాస్, హీరో మోటార్ కార్ప్ టీఎస్‌వో వెంకటేశ్, రాహుల్ మోటార్స్ సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన 'బ్లూ బెల్స్' వార్షికోత్సవాలు

నృత్యం చేస్తున్న విద్యార్థులు

కమాన్‌చౌరస్తా, జనవరి 30 : జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ హైస్కూల్లో వార్షికోత్సవ వేడుకలు అలరించాయి. నగరంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వేడుకలను డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మొండయ్య, పాఠశాల కరస్పాండెంట్ జంగ సునీతా మనోహర్ రెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం పలు పోటీల్లో, ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

ద్వితీయ శ్రేణి నగరాలను అభివృద్ధి చేస్తాం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు

ఐటీ సంస్థను ప్రారంభిస్తున్న మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్

కమాన్‌చౌరస్తా, జనవరి 30 : దావోస్‌లో జరిగిన పారిశ్రామిక వేత్తల సదస్సులో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో హైదరాబాద్‌తోపాటు ద్వితీయ శ్రేణి నగరాల్లో ఐటీ కంపెనీలతో పాటు, పలు రకాల పరిశ్రమలు వస్తాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇటీవల దావోస్ పర్యటన పూర్తిచేసుకున్న ఆయన గురువారం కరీంనగర్ శ్రీనగర్ కాలనీలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరంలో జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సంస్థలు తృతీయ శ్రేణి పట్టణాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన క్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని ఏఐసీసీ ప్రకటిస్తున్నదని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు, ఇండ్లు లేని వారిని గుర్తించి ఇస్తామన్నారు. కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురమల్ల శ్రీనివాస్ నాయకులు ఉన్నారు.

టెక్ జెనీ సాఫ్ట్‌వేర్ సంస్థ ప్రారంభం

జిల్లా కేంద్రంలోని ఐటీ టవర్‌లో ఏర్పాటు చేయనున్న సాఫ్ట్‌వేర్ సంస్థ టెక్ జెనీని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నగరంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా కేంద్రానికి చెందిన కొండా శ్యాం ఆధ్వర్యంలో స్థానిక యువతకు ఉపయోగపడేలా సంస్థను ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, తదితరులు ఉన్నారు.

మహాత్ముడి శాంతి మార్గాన్ని అనుసరించాలి

గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

తెలంగాణచౌక్, జనవరి 30: ప్రపంచానికి శాంతియుతపోరుబాట చూపించిన మహాత్మా గాంధీ శాంతి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది వేణుగోపాల్ సూచించారు. గాంధీ వర్ధంతి పురస్కరించుకొని నగరంలోని ఆయన విగ్రహానికి పట్టణ కమిటీ సభ్యులతో కలిసి పూల మాలలు ఘన నివాళుర్పించారు. అనంతరం వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ కోశాధికారి వెంకటేశ్, కార్యదర్శి శ్రీకాంత్, యువజన సంఘం అధ్యక్షుడు సాయికృష్ణ, నాయకులు సాయి, విజయ్, రాహుల్ పాల్గొన్నారు.

క్వారీ పనులను అడ్డుకున్న గ్రామస్తులు

గంగాధర, జనవరి 30 : మండలంలోని సర్వారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మర్రిగడ్డ వద్ద పిఎస్ఆర్ గ్రానైట్ క్వారీ పనులను గురువారం గ్రామస్తులు అడ్డుకున్నారు. క్వారీ నడుస్తున్న గుట్టకు పాత పెద్దమ్మ తల్లి గుడి ఉందని, కార్వీలో జరుగుతున్న పనులతో పెద్దమ్మ తల్లి గుడికి ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు తెలిపారు. క్వారీ నిర్వాహకులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. అధికారులు వచ్చి క్వారీపై చర్యలు తీసుకునే వరకూ రిలే నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు.

మహాత్మా.. మన్నించు

- గాంధీ విగ్రహం వద్ద మద్యం సీసాలు పడేసిన ఆకతాయిలు

చొప్పదండి, జనవరి 30: పట్టణంలోని పాత గ్రామపంచాయతీ ఎదుట ఉన్న గాంధీ విగ్రహం దగ్గర ఆకతాయిలు మద్యంతాగి సీసాలు పడేయగా, బీఆర్ఎస్ నిరసన కార్యక్రమంలో భాగంగా అక్కడికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, నాయకులు వాటిని గుర్తించి ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణం నడిబొడ్డున అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నా పోలీస్ యంత్రాంగం, మున్సిపాలిటీ యంత్రాంగం నిర్లక్ష్యంగా ఉండడం చాలా దారుణం అని మండిపడ్డారు. స్వయంగా బీరు సీసాలు అక్కడి నుంచి తీసి వేశారు.

మడిపల్లి జీపీలో అగ్ని ప్రమాదం

జమ్మికుంట, జనవరి 30: మండలంలోని మడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగిందని కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మడిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా సమ్మిరెడ్డి విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం ఉదయం పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణ కార్యాలయానికి వెళ్లే సరికి రికార్డులు, తదితర వస్తువులు కాలిపోతూ కనిపించాయి. వెంటనే కార్యదర్శికి సమాచారం అందించాడు. కార్యదర్శి వచ్చి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించాడు. గుర్తు తెలియన వ్యక్తులు కార్యాలయంలో అగ్ని ప్రమాదం జరిగేలా చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చెప్పారు.

ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

జమ్మికుంట, జనవరి 30: వావిలాల గ్రామానికి చెందిన సంపత్‌రావు అనే వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నగరం గ్రామానికి చెందిన కవ్వంపెల్లి ఎల్లయ్య–లక్ష్మి భార్యాభర్తలు. ఎస్సీ సామాజిక వర్గం. తమ కున్న వ్యవసాయ భూమిలో గురువారం చేనులో పత్తి కట్టెలను తొలగిస్తున్న సమయంలో పక్కనున్న భూమి యజమాని సంపత్‌రావు, ఎల్లయ్యకు చెందిన ఒడ్డును దున్నాడు. ఒడ్డు దున్నడం సరికాదని ఎల్లయ్య అడిగాడు. అందుకు సంపత్‌రావు 'ఈ రోడ్డు నాదే.. ఈ భూమి నాదే' నంటూ నానా బూతులు తిట్టాడు. పార కట్టతో కొట్టాడు. ఇది చూసిన ఎల్లయ్య భార్య లక్ష్మి అడ్డుకునే ప్రయత్నం చేసింది. ఆమెను కూడా ఇష్టానుసారంగా తిట్టాడని బాధితుల ఫిర్యాదుతో సంపత్‌రావుపై కేసు నమోదు చేశామని సీఐ చెప్పారు.

ఎంపీటీసీ స్థానాల డ్రాఫ్ట్ లిస్టు

కరీంనగర్ రూరల్, జనవరి 30 : కరీంనగర్ మండల పరిషత్ ప్రాధేశిక నియోజకవర్గ సభ్యుల(ఎంపీటీసీ) డ్రాఫ్ట్ లిస్టును ఎంపీడీవో సంజీవరావు గురువారం ప్రకటించారు. దానిపైన అభ్యంతరాలను శుక్రవారం స్వీకరిస్తారని, ఫిబ్రవరి 2న వాటిని పరిశీలించి, 3న ఫైనల్ లిస్టు ప్రచురించనున్నట్లు ఆయన తెలిపారు. కాగా, కరీంనగర్ మండలంలోని 14 గ్రామాలకు గానూ 7 ఎంపీటీసీ స్థానాలు ప్రకటించారు.

బాలసదన్, శిశుగృహ సందర్శన

కలెక్టరేట్, జనవరి 30: నగరంలోని బాలసదన్, శిశుగృహాలను జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వెంకటేశ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులతో ముచ్చటించారు. వంట గదులు తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు పరిశీలించారు. పరిశుభ్రమైన ఆహారం మాత్రమే చిన్నారులకు అందించాలని సూచించారు. లీగల్ డిఫెన్స్‌కౌన్సిల్ తణుకు మహేశ్, బాలసదన్, శిశుగృహ సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు వేగవంతం చేయాలి

కార్పొరేషన్, జనవరి 30: స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పెండింగ్ పనులను ఫిబ్రవరి ఆఖరులోగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశించారు. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో గురువారం పీఎంసీ, ఇంజినీరింగ్ అధికారులు, ఏజెన్సీ కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్ఈ రాజ్‌కుమార్, ఈఈలు యాదగిరి, డీఈలు వెంకటేశ్వర్లు, అయూబ్ ఖాన్, పీఎంసీ సందీప్, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి జాబ్ మేళా రద్దు

కలెక్టరేట్, జనవరి 30 : జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం డీఆర్‌డీఏ ఈజీఎంఎం ఆధ్వర్యంలో ఈనెల 31న నిర్వహించతలపెట్టిన జాబ్ మేళా రద్దు చేస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి వి.శ్రీధర్ తెలిపారు. కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యా